సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 18 నవంబర్ 2025 3 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి

సెంట్రింగ్ యూనిట్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

- 32 మంది లబ్ధిదారులకు శిక్షణ సర్టిఫికేట్లు అందజేత

- యూనిట్‌ల స్థాపనకు ఆర్థిక-సబ్సిడీ సహాయంపై శాఖలకు సూచనలు చేసిన కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సెంట్రింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి శిక్షణ పొందిన 32 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన లబ్ధిదారులు శిక్షణ పూర్తి చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ముందడుగు వేశారు. సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో శిక్షణ పొందిన లబ్ధిదారులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. "ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావడానికి సెంట్రింగ్ సేవలు అత్యంత అవసరమని, శిక్షణ పొందిన మీరు ఈ నిర్మాణ కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు . ఇది మీ ఉపాధికి మాత్రమే కాదు, జిల్లా గృహ నిర్మాణ పురోగతికి కూడా తోడ్పడుతుంది," అని ఆయన పేర్కొన్నారు. అలాగే లబ్ధిదారులు తమ యూనిట్లను (మిగతా 2లో)



బీర్కూరు గ్రామంలో

# భారీ దొంగతనం

- సుమారుగా 10 లక్షలు ఆస్తి నష్టం

- ఫోరెన్సిక్ నిపుణులతో వేలి ముద్రలు సేకరణ

**సూర్య,బీర్కూర్**

బీర్కూర్ మండల కేంద్రంలో భారీ ఎత్తున దొంగతనం జరిగింది. సుమారు పది లక్షల వరకు సొత్తు దొంగలించారని బాధితుడు గోడువెల్ల బోసుకున్నాడు. బాధితుని వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాండ్ల సంజీవ్ వ్యక్తి ఇంట్లో ఐదు తులాల బంగారం, 13 తులాల వెండి మూడు లక్షల వరకు నగదు, పట్టా పాస్ పుస్తకం పోయిందని ఆయన తెలిపారు. రెండు రోజుల క్రితం అత్తగారు ఇల్లు అయినటువంటి చింతకుంట గ్రామానికి బారెడు పోచమ్మ పండుగ నిమిత్తం వెళ్లి సోమవారం సాయంత్రం ఇంటికి చేరుకోవడంతో ఇంటి తాళాలు పగలగొట్టి లోపల ఉన్నటువంటి బీరువాలో ఉన్నటువంటి నగదు బంగారం దోచుకున్నారని ఆయన తెలిపారు. షాపుకు సంబంధించిన పంట పొలానికి సంబంధించిన నగదు మొత్తం ఇంట్లోనే ఉన్నాయని ఆయన తెలిపారు. సంఘటన స్థలానికి డిఎస్పి విట్టల్ రెడ్డి చేరుకొని క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించడం జరిగిందని డిఎస్పీ (మిగతా 2లో)



# చేతివాటం.... అధికారుల ఇష్టారాజ్యం

- అధికారులు తలుచుకుంటే...! ఎలా అంటే అలా...తిరుగుతాయి కరెంట్ వైర్లు

**సూర్య కామారెడ్డి టౌన్**

మున్సిపల్ పరిధిలో పట్టణం లోని ఏ ప్రాంతమైనా సరే అధికారికి నచ్చితే అధికారి తలుచుకుంటే ఏ పనైనా ఏ విధంగానైనా ఎలా ఉన్నా, నచ్చినట్టు ,ఇష్టం వచ్చినట్టు, కరెంటు పోల్స్ గాని , వైర్లు గాని వేయించుకోవచ్చు... ఇది కామారెడ్డి లోని మెడికల్ కాలేజ్ దగ్గర్లో జరిగిన పని కండ్ల కట్టినట్టు అధికారుల నిర్లక్ష్యం.. నిలువుటద్దం, రేపటి తరానికి ఇబ్బంది, అదేవిధంగా ప్రజాధనం వృధా కూడా , ఆ యొక్క లైన్ సరిగా వేసి ఉంటే ఎవరికి ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేదని అక్కడున్న ప్రజలు ఆ ప్రాంత కాలనీవాసులు తెలియజేశారు.





ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు సంబంధించి వివిధ రకాల సమస్యల పై అర్జీలను స్వీకరించి అర్జీ దారుని యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు విద్యా, వైద్యం, మిషిన్ భగీరథ, విద్యుత్, dwo, rtc, భూభారతి, రెవెన్యుకు (మిగతా 2లో)

బస్సును ఢీకొని

# యువకుడు మృతి

- కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు కామారెడ్డి నుండి పిట్లం వైపు ప్రయాణిస్తుండగా, హాజీపూర్ గ్రామంలో ఓ ప్రయాణికుడిని దింపేందుకు డ్రైవర్ బస్సును అకస్మాత్తుగా బ్రేక్ వేయగా బస్సు ఆగింది. ఈ సందర్భంగా బస్సు వెనక వున్న బైక్ ఢీకొట్టగా బైక్‌పై ఉన్న మాదిగ కాశీరాం (32) అక్కడికక్కడే మృతి చెందినట్లు, ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు. లింగంపేట మండలంలోని మంబాజీపేట గ్రామానికి చెందిన మాదిగ కాశిరాం మృతి చెందడంతో మృతుడి అన్న పెద్దకాశిరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఇంటి బిల్లులు మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందించిన లబ్ధిదారులు.

**సూర్య.బీర్కూర్**

తెలంగాణ ప్రభుత్వంలో గృహ లక్ష్మీ పథకం కింద ఇండ్లు మంజూరు కావడంతో మాజీ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు అందించారని గత రెండు సంవత్సరాల క్రితం ఇండ్లు నిర్మాణాలు పూర్తయిన ఇప్పటివరకు కనీసం ఒక్క బిల్లు కూడా మంజూరు కాలేదని, దీ%శీ%తో తీవ్ర అప్పుల పాలయ్యామని బాధితులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది వెంకటరెడ్డికి వినతి



పత్రాన్ని అందించారు. గతంలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తామని నాయకులు, అధికారులు చెప్పారని, కనీసం ఇప్పటివరకు మా సమస్యను పరిష్కరించలేదని ఇప్పటికే అప్పుల ఊబిలోకి దిగజారిపోయి తీవ్ర అవస్థలు పడుతున్నామని అధికారులు స్పందించి తక్షణమే బిల్లులు మంజూరు చేయవలసిందిగా కోరారు. ప్రభుత్వ%శీ% ఆదేశాను ప్రకారం ఇల్లు నిర్మించుకున్నప్పటికీ మా తరువాత నిర్మించుక ున్నటువంటి లబ్ధిదారులకు బిల్లులు మంజూరైన మాకు మాత్రం ఇప్పటివరకు బిల్లులు మంజూరు కాలేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రవ ంలో కుమ్మరి సాయిలు, బాలకృష్ణ, హనుమాన్లు తదితరులు ఉన్నారు.

### ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోరిన...తపస్ జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టీపీయుఎస్ జాతీయ శాఖ ఆధ్వర్యంలో గత 7న న్యూ ఢిల్లీలో ఎన్సీటీఈ ఛైర్పర్సన్ పంకజ్ అరోరా, మెంబెర్ సెక్రటరీ శ్రీమతి అభిలాష్ ఝా ఇతర అధి కారులతో ఎంబీఆర్ ఎస్ ఎం జాతీయ సంఘటన కార్యదర్శి మహేందర్ కపూర్ జి, జాతీయ ప్రధాన కార్యదర్శి గీతా భట్ తో పాటు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ (తపస్) రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్ రావు ఎన్సీటీఈ కార్యాలయంలో ఆర్టీఈ యాక్టు రాకముందు నియామకం ఐన వారికీ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. తగు డాకుమెంట్స్ చూపించడం జరిగింది. ఛైర్ పర్సన్ మాట్లాడుతూ లీగల్ ఒపీనియన్ తీసుకుంటామని కేంద్ర విద్యా శాఖమాత్యులు ఈనెల 18 వ తేది ప్రత్యే కంగా దీనిపై సమావేశం ఏర్పాటు చేశారని ఆ సమావేశంలో ఆర్టీఈ యాక్టు రాక ముందు నియుక్తిలైన వారికీ టెట్ నుండి ఉద్యోగ కొనసా గింపు, పదోన్నతులకు మినహాయింపు ఇవ్వడానికి అన్ని రకాలుగా ఆలోచన చేసి అమలు చేయడానికి సుముఖంగా ఉన్నారని చెప్పడం జరిగిందని తపస్ జాతీయ, రాష్ట్ర భాద్యులకు అభినంద సమావేశం లో తపస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్ లు, రాష్ట్ర భాద్యులు రవీంద్రనాథ్ ఆర్య, రమేష్ కుమార్, భాస్కరా చారి , మ్యాక రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## విచారణ చేపట్టారు కానీ నివేదిక మర్చిన డిపిఎం.

**- కలెక్టర్ ఆదేశాలు పాటించని అధికారులు**

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని భువనేశ్వరి మహిళా సంఘ సభ్యులు గ్రూప్ కు సంబందించిన గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి లబ్ధి పొందే రుణం ఇప్పించకుండా, ఇబ్బందులకు గురి చేస్తున్న వివో ఏ సువర్ణపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఎం సంధ్యారాణి గత నెల 31వ తేదీన ఉప్లూర్ గ్రామంలోని మహిళా సంఘ భవనంలో గ్రూప్ సభ్యులు మరియు వివోఏ సమక్షంలో విచారణ చేపట్టారు.కానీ 18 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నివేదిక ఉన్నతాధికారులకు సమర్పించలేదని సంబంధిత పిడి సాయగౌడ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు కానీ నివేదిక మర్చిన డిపిఎం .ప్రభుత్వం మహిళను లక్షణాధికారి చేసే ధ్యేయంగా, మహిళా సంఘాల ను బలోపేతం చేయాలని చెబుతూ ఉంటే అధికారులు మాత్రం గ్రామాలలో మహిళా సంఘ సభ్యులకు రుణాలు ఇప్పించుటలో చాలా జాప్యం చేస్తూన్నారు.వరకు నచ్చిన గ్రూప్ సభ్యుల ముందుగా ఇప్పిస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు, కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## వేల్పూరు బీసీ కాలనీలో కార్డన్ సెర్చ్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల భద్రత కొరకై నేరాల నివారణ ద్వారా భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేల్పూర్ ఎస్సై సంజీవ్ తెలిపారు.వాహనాలను తనిఖీ చేస్తూ పత్రాలను పరిశీలించారు. నిషేధిత వస్తువుల కోసం శోధన చేశారు. ఆయుధాలు గుట్కా గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన వస్తువులు కొరకు తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక ప్రాంతాన్ని పోలీసులు చుట్టూముట్టుగా నిర్దిష్ట ప్రాంతాన్ని ఎంచుకొని ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం సిఐ లు శ్రీధర్ రెడ్డి భీంగల్ సీఐ సత్యనారాయణ భీమ్గల్ ఎస్సై సందీప్, మోర్తాడ్ ఎస్సై రాము, ఏరుగట్ల ఎస్ఐ రాజేశ్వర్, మెండోరా ఎస్సై సువాసిని ,నందిపేట ఎస్సై రాము, అలాగే కానిస్టేబుల్స్ మొత్తం 65 మంది వరకు ఈ కార్డన్ సెర్చ్ లో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి నివాసితుల వివరాలు తెలుసుకొని వీధిలో ఉన్న వాహనాలు ఆపి నంబర్ ప్లేట్లను తనిఖీలు చేశారు. కొత్తగా వచ్చిన వ్యక్తులు లేదా అనుమానాస్పదంగా కనిపించే గురించి ఆరా తీయడం జరిగిందన్నారు అన్నారు.

### బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**- మాజీ ఎంపీటీసీ అజ్మీర గోవింద్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు నాగం శ్రీనివాస్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్అన్న ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని నాలుగో వార్డ్ పరిధిలో వెంకటరామ్ నగర్ వడ్డెర కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దుండగుల ఎల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ అజ్మీర గోవింద్, ఎన్ ఎస్ యు ఐ యువ నాయకుడు నాగం శ్రీనివాస్ లు సోమవారం పరామర్శించారు , వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లయ్య అందరితో మృతి చదిన దుండగుల ఎల్లయ్య అందరితో కలుపుగోలుతనంగా ఉండేవారని ఆయన మృతి చెందటం బాధాకరమని తెలిపారు.ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంచం సిద్ధిరాములు, ఎల్లు బాబు, రమేష్, రెనిల్ , సాయిలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీ లకు మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ, బృందావన్ కాలనీ, కౌండిన్య కాలనీ, జి ఆర్ కాలనీలకు మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల బోరు నుండి వచ్చే ఫ్లోరైడ్ వాటర్ తాగడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. అదేవిధంగా బోరు నుండి వచ్చే నీరు అపరిశు భ్రంగా ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండడం వల్ల పక్షవాతం జుట్టు రాలిపోవడం ఇన్ఫెక్షన్లు వచ్చి అక్కడి ప్రజలు రోగాల పాలవుతున్నారని కావున వెంటనే మిషన్ భగీరథ ద్వారా కనెక్షన్ అందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ , కే సత్యం తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ యూనిట్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగస్వాములు కావాలి

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయం ,సబ్సిడీలు అందించేందుకు పరిశ్రమల శాఖ, బ్యాంకులు, డీఆర్డీఏ మధ్య సమన్వయం చేయాలని కలెక్టర్ డీఆర్డీఏఆదేశించారు. అందుకు అవసరమైన సహక ారాన్ని డీఆర్డీఏ అధికారులు వెంటనే డీఆర్డీఏఅందించాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారులు, అదనపు డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డిపిఎం సాయిలు, ఏపీఎం రాజేందర్, అలాగే లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరు గ్రామంలో భారీ దొంగతనం.

(మొదటి పేజి తరువాయి)

తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు. డీఎస్పీ వెంట సిఐ తిరుపతయ్య, ఎస్సై మహేందర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

సంబంధించిన వివిధ రకాల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్లతో మాట్లాడుతూ భూభారతీ, రెవెన్యు సదస్సులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని, అలాగే ఆయా మండలాల తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రా లను ప్రతీ రోజు పర్యవేక్షించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజావాణి కి 87 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## 17 నుండి పత్తి కొనుగోళ్లు బంద్

**- జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని మార్కెట్ యార్డుల్లో నవంబర్ 17 నుంచి పత్తి కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకటించారు. సీసీఐ (%జజ×%) అమలు చేస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3 నిబంధనల కారణంగా కాటన్ కమిషన్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, జిల్లా అసోసియేషన్ కొనుగోళ్లకు ముందుకు రాకపోవడంతో, కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి, తదుపరి ప్రకటన వచ్చేవరకు తమ పత్తిని జిన్నింగ్ మిల్లులకు %జజ×% సెంటర్ కి తీసుకురావద్దని అధికారులు సూచించారు.

### పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణంలో భాగంగా పూర్తయినటువంటి జుంభారతి బాలమణి లబ్ధిదారుల యొక్క గృహ ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర కోఆపరేటివ్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఇంటికల్లా నిర్మాణమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, నరేందర్, రాజేందర్, గంగయ్య, రేవంత్, భూమారెడ్డి, రాజు, రాజేందర్ ,లహరి, లావణ్య, సతీష్, మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాట్య మయూరి నృత్య కళ ప్రదర్శన

**సూర్య బాల్కొండ**



శివమ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈరోజు రవీంద్ర భారతి, హైదరాబాద్ లో జరిగిన నాట్య మయూరి నృత్య కళా ప్రదర్శన నాట్య గురువు గుజరాతీ స్వాతి ఆధ్వర్యంలో నిజామాబాద్, బాల్కొండ, ముప్కాల్ చిన్నారులు నాట్య ప్రదర్శనలో పాల్గొని అవార్డ్స్ ఎంపీ కృష్ణయ్య చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.చిన్నారులు బి.సాత్విక, జె.సహస్ర, పి. నిత్య శ్రీ పాల్గొన్నారు.

# పాఠశాల డైరెక్టర్ గా వేద సాహితీ

**సూర్య బాన్సువాడ**

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థలో నూతన మార్పులను అమలు చేయాలనే లక్ష్యంతో ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం ముందడుగు వేసి, పాఠశాల అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఆక్స్ఫర్డ్ స్కూల్ నూతన డైరెక్టర్‌గా ప్రముఖ విద్యావేత్త పంతులు నరేష్ తనయ వేద సాహితీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎం.సి.ఎ పట్టా పొందుతున్న వేద సాహితీకి అంగ్ల భాషలో ప్రావీణ్యత, సాంకేతిక పరిజ్ఞాన పట్ల దిట్టత వంటి ప్రత్యేకతలు ఉన్నాయి. విద్యారంగంలో జరుగుతున్న మార్పులను లోతుగా అధ్యయనం చేసిన ఆమె, విద్యార్థులలో నూతన నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరం అని భావిస్తున్నారు. 21వ శతాబ్దపు అవసరాల ప్రకారం డిజిటల్ లిటరసీ, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కరణ దక్షత, క్రిటికల్ థింకింగ్ వంటి నైపుణ్యాలను విద్యార్థుల్లో బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పుస్తక జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా జీవన నైపుణ్యాలు పొందేలా ప్రోగ్రామ్‌లు రూపొందించనున్నట్లు ప్రకటించారు. ఉపాధ్యా యులకు ఆధునిక బోధన విధానాలపై శిక్షణలు అందించడం, తల్లిదండ్రులతో నిరంతర సమన్వయం, తరగతి వారీగా చదువు నాణ్యత పెంపు,సృజనాత్మక వాతావరణ నిర్మాణం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపు, నూతన క్లబ్బుల స్థాపన, పోటీల నిర్వహణ, ప్రతిభ వెలికి తీయడానికి ప్రత్యేక కార్య క్రమాలు



చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి పెంపొందించడం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని వేద సాహితీ పేర్కొన్నారు. పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను మరింత బలోపేతం చేసి, ఉపాధ్యాయ,విద్యార్థి సంబంధాలను సానుకూలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, విలువల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని వేద సాహితీ స్పష్టంచేశారు. ఆక్స్ఫర్డ్ స్కూల్‌ను జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలో కూడా ఒక మోడల్ విద్యాసంస్థగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంపూర్ణ శక్తితో కృషి చేస్తానని ఆమె తెలిపింది.

## భవిత సెంటర్లో 7 గురు చిన్నారులకు

**- ఫిజియోథెరపీ నిర్వహించిన డాక్టర్ అరుణ్..!**

**-ఐ ఈ అర్ పి ద్యాగల. వెంకటేష్ ..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో సోమవారం ఫిజియోథెరపీ సెంటర్లో 7 గురు విద్యార్థులకు ఫిజియో థెరపీ నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి, ధ్యాగల వెంకటేష్ తెలిపారు సోమవారం సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ ఫిజియో థెరపీ, క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని తెలిపారు, భవిత సెంటర్లో డాక్టర్ అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగుదల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరా ల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియో థెరపీ సేవలను సద్వినియో గం చేసుకోవాలని సూచించినారు. 7 మంది శారీరక దివ్యాంగులకు సోమవారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి సోమవారం చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకు వచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , ద్యాగల వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లకు వేగం

**- దేవునిపల్లిలో స్వయంగా మున్సిపల్ కమిషనర్ మార్కింగ్..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నాలుగో వార్డ్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరో దశకు చేరుకుంది. లబ్ధిదారులు ఎదురు చూస్తున్న గృహ నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ దేవనపల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇళ్లకు తానే స్వయంగా మార్కింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు బెస్త పోచవ్వ గృహ స్థలాన్ని పరిశీలించి, నూతన గృహ నిర్మాణం త్వరితగతిన ప్రారంభం కావాలని సూచించారు. ఇందిరమ్మ పథకం ద్వారా కల నెరవేరబోతున్నందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఇందిరమ్మ పథకం అమలులో చూపుతున్న చొరవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డు ఆఫీసర్ రాజిరెడ్డి, బిల్ కలెక్టర్ రుడావత్ నరేష్, జిపిఓ హనుమాన్లు, ఏఎంసీ డైరెక్టర్ నాగం శంకరయ్య, నీల రవి తో పాటు గ్రామ పెద్దలు, నాగం పరంధాములు, తదితర యువకులు, పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పై ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉద్యమం..!

**-జిల్లా, మండల మధ్యాహ్న భోజన అధ్యక్షురాళ్లు సోఫియా,హేమలత...!**

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోస్ట్ బాక్స్ దగ్గర నిలబడి మండల కమిటీ సభ్యులందరికీ కలిసి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు ముఖ్యంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు అనంతరం మధ్యాహ్న భోజన కార్మిక నాయకురాలు. హేమలత, మధ్యాహ్నన్న భోజన జిల్లా అధ్యక్షురాలు సోఫియా, లు మాట్లాడుతూ మొదటిగా మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు బకాయిలు జిల్లాకు 8 కోట్ల రూపాయలు విడుదల చేయాలని అదేవిధంగా ప్రతి విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు లేదా నిత్యవసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ను ఉచితంగా సరఫరా చేయాలని మరియు ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటానికి ప్రతి కార్మికుడికి 10,000 వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికురాలికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతోని సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తూ పోస్ట్ బాక్స్ లో వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి కి. పంపించినట్లు తెలిపారుఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు సోఫియా మండల అధ్యక్షురాలు హేమలత , బట్టు బాలమణి, తో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు సంగీత , బద్య నాయక్ విమల, అంజమ్మ, సోకబ్జి , ఎర్రమన్ను కుచ్చ రాములు, కార్మికులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్‌లో కౌన్సిలింగ్ సెషన్లు

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడలో సీనియర్ సిటిజన్స్ దినోత్సవం పురస్కరించుకుని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో సోమవారం ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు .బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన పలువురు వృద్ధులు,వారి కుటుంబ, ఆస్తి, మరియు వ్యక్తిగత సమస్యలపై స్పందనీయంగా వినిపించి, పరిష్కార మార్గాలను సూచించా లనుకోరారు. 2025 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు మొత్తం 11 సీనియర్ సిటిజన్ కేసులు విజయ వంతంగా పరిష్కరించబడినట్లు కమ్యూనిటీ మీడి యేషన్ సిబ్బంది తెలిపారు. వృద్ధుల ఆత్మగౌరవాన్ని కాపాడు తూ, అత్యంత సున్నితంగా వ్యవ హరించడం తమ ప్రధాన కర్తవ్య మని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు పుష్పావతి, అయ్యాల సంతోష్, అహ్మద్ హుస్సేన్, రామకృష్ణారెడ్డి, నాగుల గమ సాయిబాబు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కొన సాగిస్తామని, 60 ఏళ్లకు పైబడిన వృద్ధులకు ఏవైనా కుటుంబ, ఆస్తి లేదా హక్కుల సంబంధిత సమస్యలు ఉన్నా వెంటనే కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ను సంప్రదించాలని సూచించారు. వృద్ధుల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని వారు భరోసా ఇచ్చారు.

## రైతులు సొసైటీల ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

**సూర్య- బిక్కనూర్**



జాతీయ సహకార వ్యవస్థ ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని,తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న చెప్పారు. సోమవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి సింగిల్ విండో సొసైటీ వద్ద 72వ సహకార వారోత్సవాలలో భాగంగా ఆయన పాల్గొని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ ఆర్గానిక్ సాగు విస్తరణ, ఆదాయ వృద్ధి, వ్యాపార అవకాశాల బలోపేతానికి ప్రణాళికలు రూపొం దించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బాలా గౌడ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ క్లస్టర్ ఆఫీసర్ రమేష్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియాంక, సొసైటీ సీఈవో మోహన్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య నస్రుల్లా బాద్**



డిసీఎం వ్యానులో అక్రమంగా తరలిస్తున్న సుమారు పన్నెండు టన్నుల రేషన్ బియ్యాన్ని నసురుల్లబాద్ మండలం దుర్కి చౌరస్తా వద్ద సోమవారం తెల్లవారు జామున పోలీసులు పట్టుకున్నారు. బాన్సు వాడ ఏఎస్ఐ సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో డిసిఎం వాహనా న్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గమనించారు .డ్రైవర్ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి డిసిఎం వాహనాన్ని నసురుల్లా బాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసిన అనంతరం ఈ బియ్యాన్ని రెవేన్యూ శాఖకు అప్పగించను న్నట్టు పోలీసులు తెలిపారు.

## ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన వేల్పూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య వేల్పూర్**



భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ గత 45 రోజులుగా తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఇప్పుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జాతీయస్థాయిలో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయడానికి పిలుపు ఇచ్చినందున నిజాంబాద్ జిల్లా వేల్పూర్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు. ఈరోజు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ఉంటుందని దీనికి దేశం నలుమూలల రాష్ట్రాల నుండి హాజరవుతున్నారని అన్నారు. వేల్పూర్ మండలం నుండి వేల్పూర్ మండల అధ్యక్షులు తెడ్డు శివరాజ్ మాదిగ ఎం.ఎస్.ఎఫ్ కన్వీనర్ కనకపు శ్రీదీప్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ నవదీప్ మాదిగ, మండల ఎంఆర్పిఎస్ నాయకులు తరలి వెళ్లారు.

## శ్రీ సరస్వతి మహా క్షేత్రంలో కార్తీకదీపం

**- హాజరైన ఆలయ నిర్మాత విటల్ పటేల్, భక్తులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ సరస్వతి మహాక్షేత్రంలో కార్తీక మాసంలోని చివరి సోమవారం రోజున “” కార్తీక సోమవారం సాయంత్రాన కార్తీకదీపం””” భక్తులు వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాన్ని వెలిగించి ఆకాశానికి చేర్చారు, ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత వాసి విటల్ పటేల్ , సిద్ధ గౌడ్ నారాయణ రెడ్డి మహేష్ రాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.